
సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం । 30 । జనవరి । 2025



సోమశిలలో 67.494 టీఎంసీలు

సోమశిల: జలాశయంలో బుధవారానికి 67.494 టీఎంసీలు ఉన్నాయి. 1843 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, దిగువ కాలువలకు 3,950 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.83,530
22 క్యారెట్ల ఆర్నమెంట్ (గ్రా)	రూ.7,608
మూడు శాతం జీఎస్టీతో	రూ.7,856
సవర (8 గ్రాములు)	రూ.62,688

గరిష్టం/కనిష్టం
31.5 /22.2

వాతావరణం

జిల్లాలో వాతావరణం గురువారం సాధారణంగా ఉంటుందని ఆ శాఖ అధికారులు తెలిపారు. గాలిలో తేమ బుధవారం 58 శాతంగా నమోదైంది.

న్యూస్‌రీల్

సర్పంచ్ చెక్ పవర్ రద్దు

నెల్లూరు (పొగతోట): పంచాయతీ నిధుల ఖర్చుకు సంబంధించి సరైన బిల్లులు లేని కారణంగా, నిధుల దుర్వినియోగం తదితర అంశాలపై చేజర్ల మండలం గొల్లపల్లి సర్పంచ్ జయంతి చెక్ పవర్‌ను రద్దు చేస్తూ కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే ఇచ్చిన షోకాజు నోటీసుకు సంజాయిషీ ఇవ్వకపోవడంతో చెక్‌పవర్‌ను తాత్కాలికంగా రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

దళితుల మధ్య చిచ్చు పెట్టిందే చంద్రబాబు



నెల్లూరు రూరల్: రాష్ట్రంలో దళితులు, ఓబీసీలు కలిస్తే ఉత్తరప్రదేశ్‌లో మాదిరి అధికారంలోకి వస్తారని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అందుకే దళితులు ఏకమవకుండా వారి మధ్య చిచ్చు పెట్టి ఒక వర్గాన్ని చంద్రబాబు తమ వైపు తిప్పుకున్నారని తెలిపారు. దళితులను ఓబీసీలను కూడా కలవనీయకుండా చేసి అధికారాన్ని కాపాడుకుంటున్నారన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేట్ పరం చేయనని మోదీతో చెప్పించాల్సిన బాధ్యత చంద్రబాబుదేనన్నారు. ప్రజలు ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు స్థానిక కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): వెనుకబడిన తరగతుల సంక్షేమ కార్పొరేషన్ ద్వారా బ్యాంకు లింకేజీ సబ్సిడీ రుణాలు మంజూరు కోసం ఓబీఎంఎంఎస్ ద్వారా ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని బీసీ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ ఏ నిర్మలాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు, బలిజ ఒంటరి, తెలగ, కులాల్లోని నిరుద్యోగ లబ్ధిదారులు జనవరి 30 నుంచి ఫిబ్రవరి 7 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. అర్హులైన వారు ఓబీ ఎంఎంఎస్ దరఖాస్తులను పంపాలని కోరారు.

టీచర్ల సమాచారాన్ని అప్‌డేట్ చేయాలి

నెల్లూరు (టౌన్): జిల్లాలోని ప్రభుత్వ యాజమాన్యాల్లో పనిచేస్తున్న అన్ని క్యాడర్లలోని ఉపాధ్యాయులు విద్యాపరమైన, వృత్తి పరమైన సమాచారాన్ని cse. ap. gov. in వెబ్‌సైట్‌లో తమ వ్యక్తిగత లాగిన్ ద్వారా అప్‌డేట్ చేయాలలని డీఈఓ ఆర్.బాలాజీరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 31వ తేదీ వరకు ఎడిట్ ఆప్షను ఉంటుందని, సాయంత్రం 5 గంటల ద్వారా క్లోజ్ అవుతుందని పేర్కొన్నారు.

పకడ్బందీగా ఇంటర్ పబ్లిక్ పరీక్షలు



మాట్లాడుతున్న ఆర్ఐఓ శ్రీనివాసులు

నెల్లూరు (టౌన్): మార్చి 1 నుంచి జరిగే ఇంటర్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆర్ఐఓ ఆదూరు శ్రీనివాసులు తెలిపారు. బుధవారం స్థానిక స్టోన్‌హౌస్‌పేటలోని కేఏసీ జూనియర్ కళాశాలలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్‌తో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1, 3 తేదీల్లో 187 జూనియర్ కళాశాలల్లో నైతిక, మానవీయ విలువలు, పర్యావరణ విద్య పరీక్షలు జరుగుతాయన్నారు. 5వ తేదీ నుంచి ఒకేషనల్ ప్రాక్టికల్స్ జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలను అందించాలన్నారు. పరీక్షల జిల్లా కమిటీ సభ్యులుగా దీన్‌దయాళ్, వేణుగోపాల్, కొండయ్య, శ్రీనివాసరావు వ్యవహరిస్తారని చెప్పారు. అనంతరం పరీక్షల సామగ్రిని ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, సూపరింటెండెంట్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఇన్‌చార్జి పీడీగా గంగాభవాని



నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నెల్లూరు ఐసీడీఎస్ ఇన్‌చార్జి పీడీగా గంగాభవాని బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఐసీడీఎస్ పీడీగా పనిచేస్తున్న సుజాత సెలవు వెళ్లడంతో గంగాభవానిని ఇన్‌చార్జిగా నియమించారు. గంగాభవాని ప్రస్తుతం డ్వామా పీడీగా పని చేస్తున్నారు.

భూమి పాయే.. బతుకూ పోయే..



భూమితో రైతుకు విడదీయలేని బంధం. మట్టిని పెకళించి.. స్వేదం చిందించి.. సేద్యం చేసే రైతు తన భూమిని కన్నతల్లి కంటే మిన్నగా భావిస్తాడు. అటువంటి భూమిని నమ్ముకుని బతికే అన్నదాతలు తమ బిడ్డల భవిష్యత్‌ను కాంక్షించి పారిశ్రామిక అవసరాల కోసం అమ్ముకున్నారు. ఆ రోజు ప్రభుత్వం పదో పరకో ఇచ్చి కొనుగోలు చేసిన భూములను కార్పొరేట్ సంస్థకు అప్పగించింది. భూమిపోయినా.. బతుకుపోయినా.. భవిష్యత్ ఉంటుందని భావించిన రైతుల ఆశలు పదిహేడేళ్లుగా పగటి కలగా మిగిలిపోయాయి. రూ.కోట్లు పలుకుతున్న తమ భూములు కళ్ల ముందు నిర్జీవంగా పడి ఉండడం చూసి అన్నదాతలు కుమిలిపోతున్నారు.

'రిలయన్స్' సేకరించిన భూములు పదిహేడేళ్లుగా బీడు

- థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌ల కోసం 2,668 ఎకరాల సేకరణ
- కార్యరూపం దాల్చని ప్రాజెక్ట్.. ఉపయోగపడని భూములు
- నాడు ఎకరాకు రూ.7.70 లక్షలే పరిహారం
- అదే ఎకరా భూమి విలువ ఇప్పుడు రూ.కోట్లు
- కృష్ణపట్నంలో అటవీ ప్రాంతాన్ని తలపిస్తున్న పరిస్థితి
- ఇటీవల అనిల్ అంబానీ వచ్చి భూముల పరిశీలన

ముత్తుకూరు: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పారిశ్రామికాభివృద్ధిని కొత్త పుంతలు తొక్కించారు. వైఎస్సార్ సీఎం కాక ముందు వరకు చీకటి ఆంధ్రప్రదేశ్‌గా ఉండేది. రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలని, విద్యుత్ కోతలు, కొరత లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ రంగంతోపాటు ప్రైవేట్ రంగంలో విద్యుత్ ప్రాజెక్ట్‌లు ఏర్పాటు చేయాలని యోచన చేశారు. అందులో భాగంగా ముత్తుకూరు మండలం నేలటూరులో ప్రభుత్వ రంగ జెన్‌కో విద్యుత్ ప్రాజెక్ట్‌లకు వైఎస్సార్ శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో కోస్టల్ ఆంధ్ర పవర్ లిమిటెడ్ పేరుతో రిలయన్స్ సంస్థ రిలయన్స్ పవర్స్ యాజమాన్యం కృష్ణపట్నంలో 3,960 మెగావాట్ల రిలయన్స్ అల్ట్రామెగా థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందు కోసం 2007లో ప్రభుత్వం భూసేకరణ చేపట్టింది.

ఎకరాకు రూ.7.70 లక్షల పరిహారం

రిలయన్స్ విద్యుత్ ప్రాజెక్ట్ కోసం రైతుల నుంచి మాగాణి, మెట్ట భూములే కాకుండా దేవాలయాలు, సీజేఎఫ్ఎస్ భూములు మొత్తం 2,668 ఎకరాలు సేకరించారు. అయితే అప్పట్లో పట్టా భూములు ఎకరాకు రూ.7.70 లక్షల



ప్రాజెక్టులో యంత్రాల గోడౌన్



రిలయన్స్ పవర్ ప్రాజెక్టు ప్రధాన ద్వారం

పరిహారంగా ఇచ్చారు. భూమి సేకరించినప్పుడు ప్రభుత్వం ఇచ్చిన పదో పరకో అప్పుడే ఖర్చయిపోయాయి. అదే భూములు కొద్ది రోజులకే రూ.కోట్లు పలికాయి. ఈ ప్రాజెక్ట్ కోసం అయ్యవారప్పకండ్రిగ, శంభునితోపు గ్రామాలను సైతం ఖాళీ చేయించి, ముత్తుకూరు సమీపంలో పునరావాస కాలనీలు ఏర్పాటు చేశారు. ముక్కారు పంటలు పండే భూములను రైతులు పారిశ్రామికాభివృద్ధి కోసం త్యాగం చేశారు. ఆ భూమి మీదనే బతికే రైతులు భూములు పోయినా.. తమ బిడ్డలకు ఉద్యోగాలు వస్తాయి.. బంగారు భవిష్యత్ ఉంటుందని భావించారు. కానీ భూములు పోయి.. బతుకు పోయి.. భవిష్యత్ కానరాక రైతు కుటుంబాలు కూలీలుగా మారారు.

అర్ధాంతరంగా నిలిచిపోయిన ప్రాజెక్ట్

రూ.20,000 కోట్ల అంచనాలతో ప్రాజెక్ట్ పనులు 2008లో ప్రారంభమయ్యాయి. ప్రాజెక్టు చుట్టూ ఎత్తైన గోడ నిర్మాణం పూర్తి చేశారు. ప్రత్యేక రోడ్లు నిర్మించారు. పెద్ద పెద్ద అడ్మినిస్ట్రేషన్ భవనాలు నిర్మించారు. పెద్ద ఎత్తున యంత్రాలు, పరికరాలను దిగుమతి చేసుకొన్నారు. యజమాని అనిల్ అంబానీ పర్యటన కోసం హెలిప్యాడ్ కూడా ఏర్పాటు చేశారు. అల్ట్రామెగా పవర్ ప్రాజెక్ట్ నిబంధనల ప్రకారం విద్యుత్ ఉత్పత్తిలో ఆంధ్ర (ఉమ్మడి తెలుగు రాష్ట్రాలు)కు 40 శాతం, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రకు 20 శాతం చొప్పున విద్యుత్ పంపిణీ జరగాలని ఒప్పందాలు కుదిరాయి.

భూములు తిరిగి రైతులకు ఇచ్చేయాలి

పశ్చిమబెంగాల్ సింగూరులో ప్రాజెక్ట్ కోసం సేకరించిన భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడంతో అక్కడి ప్రభుత్వం గతంలో తిరిగి రైతుల పరం చేసింది. ఆ తరహాలోనే రిలయన్స్ ప్రాజెక్ట్ కోసం సేకరించిన భూముల్ని కూడా రైతులకు స్వాధీనం చేయాలని సర్వేపల్లి ఎమ్మెల్యే హోదాలో గతంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి పలుమార్లు డిమాండ్ చేశారు. స్థానిక నాయకులతో కలిసి ప్రాజెక్ట్‌ను పరిశీలించారు. చట్ట ప్రకారం రైతుల భూముల్లో ప్రాజెక్ట్ ఏర్పాటు చేయకుంటే వాటిని తిరిగి రైతుల పరం చేయాలని ఆందోళన చేశారు. కానీ దాదాపు 17 ఏళ్లు గడుస్తున్నా.. ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చలేదు. తిరిగి భూములు రైతుల పరం కాలేదు. ఈ నేపథ్యంలో ఇటీవల రిలయన్స్ అధినేత అనిల్ అంబానీ కృష్ణపట్నంలోని భూములను స్వయంగా పరిశీలించారు. దీంతో స్థానికంగా ఆశలు చిగురిస్తున్నాయి. ఈ భూముల్లో కొత్త పరిశ్రమలు వస్తాయని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని, గ్రామం అభివృద్ధి చెందుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

అనూహ్యంగా రైతు బతుకు తలకిందులు

పనులు వేగంగా జరుగుతున్న దశలో ఎంఓయూలో చేసుకున్న ఒప్పందాలకు–వాస్తవ పరిస్థితులకు మధ్య తలెత్తిన తేడా వల్ల 2011లో అనూహ్యంగా ప్రాజెక్ట్ పనులు నిలిచిపోయాయి. ఈ పరిణామాలతో భూములిచ్చిన కృష్ణపట్నం పంచాయతీ రైతులు హతాశులయ్యారు. భూముల పరిహారంగా పుచ్చుకున్న డబ్బు కరిగిపోయింది. ప్రాజెక్టు ద్వారా ఉపాధి, ఉద్యోగావకాశాలు పొందవచ్చని భావించిన రైతులు, యువకుల ఆశలు అడియాశలయ్యాయి. సన్న, చిన్నకారు రైతులు కూలీలుగా మారారు. పునరావాస కాలనీల్లో అభివృద్ధి పడకేసింది.



విలువైన భవనాల చుట్టూ ముళ్ల చెట్లు



గతంలో రిలయన్స్ ప్రతినిధులను ప్రశ్నిస్తున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి (ఫైల్)

కృష్ణపట్నం పంచాయతీ అభివృద్ధి జరగాలి



ప్రాజెక్ట్‌ల కోసం భూములు సేకరించి, కృష్ణపట్నం చుట్టూ ప్రహరీ నిర్మించారు. ప్రాజెక్ట్‌లు రాకపోవడం వల్ల అటు రైతులకు వ్యవసాయం, ఇటు యువతకు ఉద్యోగాలు కరువయ్యాయి. పేదలు ఉపాధికి దూరమయ్యారు. రిలయన్స్ కోసం సేకరించిన భూముల్లో కొత్త ప్రాజెక్ట్ ఏర్పాటు చేసి, యువతకు ఉద్యోగాలు, పేదలకు ఉపాధి కల్పించాలి.
– కారంచేటి ప్రసాదశర్మ, ఎంపీటీసీ సభ్యుడు, కృష్ణపట్నం

యువకులకు ఉద్యోగ కల్పన జరగాలి



రిలయన్స్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్‌కు అనిల్ అంబానీ ఇటీవల వచ్చినట్లు తెలిసింది. ఈ ప్రాజెక్ట్ కోసం సేకరించిన భూముల్లో కాలుష్యం లేని పరిశ్రమలు ఏర్పాటు కావాలి. చదువుకున్న యువకులకు ఉద్యోగాల కల్పన జరగాలి. గ్రామం అన్ని విధాలా అభివృద్ధి జరగాలి. ప్రాజెక్ట్‌లు ఏర్పాటు కాకుంటే రైతులకు తిరిగి భూములు స్వాధీనం చేయాలి.
– రాగాల వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్, కృష్ణపట్నం

విప్ భయం.. పదవీ గండం

నెల్లూరు కార్పొరేషన్‌తోపాటు బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీలో డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్ల ఎన్నిక ప్రక్రియకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయడంతో పార్టీ ఫిరాయింపుదారులకు ఎన్నికల భయం పట్టుకుంది. రాజకీయ పార్టీ లు జారీ చేసిన విప్‌ను ధిక్కరిస్తే పదవులు కోల్పోయే అవకాశం ఉండదంతో కార్పొరేటర్లతోపాటు కౌన్సిలర్లలో ఆందోళన మొదలైంది. కూటమి ప్రభుత్వం రావడంతో కొందరు రాజకీయ ప్రయోజనాలు ఆశించి.. మరి కొందరు అధికార పార్టీ ఎమ్మెల్యేల బెదిరింపులకు భయపడి వైఎస్సార్‌సీపీ నుంచి గెలిచిన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు పచ్చకండువాలు కప్పుకున్నారు. ఇప్పుడు ఎన్నికలు రావడంతో వారిని విప్ భయం వెంటాడుతోంది.

- వచ్చే నెల 3న డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్ల ఎన్నిక
- ఆయా పదవులకు వైఎస్సార్‌సీపీ నుంచి ఎన్నికల బరిలో అభ్యర్థులు
- నెల్లూరు కార్పొరేషన్‌లో వైఎస్సార్‌సీపీ సింబల్‌పై గెలిచిన 54 మంది కార్పొరేటర్లు
- బుచ్చిలో 20 మంది కౌన్సిలర్లలో 18 మంది వైఎస్సార్‌సీపీ వారే
- కూటమి ప్రభుత్వం రాకతో పార్టీ ఫిరాయించిన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు
- పార్టీ ఫిరాయింపుదారుల గుండెల్లో రైళ్లు

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: వైఎస్సార్‌సీపీ సింబల్‌పై గెలిచి.. అధికార దాహంతో నెల్లూరు కార్పొరేషన్‌తో పాటు బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీలో పార్టీ ఫిరాయించిన కార్పొరేటర్లు, కౌన్సిలర్లపై అనర్హత వేటు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. వైఎస్సార్‌సీపీ కూడా ఈ విషయంలో చట్టప్రకారం వ్యూహాన్ని అనుసరించేందుకు సిద్ధమవుతోంది. ఫిబ్రవరి 3న నెల్లూరు కార్పొరేషన్‌లో డిప్యూటీ మేయర్, బుచ్చిరెడ్డి పాళెం నగర పంచాయతీలో వైస్ చైర్మన్ల ఎంపికకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

విప్ జారీ చేస్తే..

నెల్లూరు కార్పొరేషన్, బుచ్చిరెడ్డిపాళెంలో జరిగే డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్ల ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విప్ జారీ చేసే అవకాశం ఉంది. విప్ ధిక్కరించి భిన్నంగా ఓటేసినా, ఎన్నికలకు గైర్హాజరైనా పార్టీ ఫిరాయింపుల చట్టం వర్తిస్తుందని గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఉంది. పార్టీ విప్‌ను ఉల్లంఘిస్తే



తప్పక అనర్హత వేటు పడడం ఖాయంగా కనిపిస్తోంది. 1980లో 52వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని పదో షెడ్యూల్లో చేర్చారు. 2003లో పంచాయతీరాజ్ చట్టాన్ని కూడా సవరణలోకి తీసుకువచ్చారు. విప్ ఉల్లంఘనులపై వైఎస్సార్‌సీపీ న్యాయస్థానం ద్వారా అనర్హత వేటు వేయించేందుకు ఆ పార్టీ నేతలు న్యాయ నిపుణులతో చర్చిస్తున్నారు.

నెల్లూరు కార్పొరేషన్‌లో..

నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో 54 డివిజన్లు ఉన్నాయి. అప్పట్లో అన్ని డివిజన్లలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులే గెలుపొందడంతో ఆ పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. అయితే మారిన రాజకీయ పరిణామాల్లో అప్పటి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి టీడీపీలోకి వెళ్లడంతో కొందరు ఆయన వెంట వెళ్లిపోయారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మరికొందరు కార్పొరేటర్లు వారి రాజకీయ అవసరాలు, స్థానిక ఎమ్మెల్యేల బెదిరింపుల పర్వంతో టీడీపీ కండువాలు కప్పుకున్నారు. ఇప్పటికే దాదాపు 40 మంది కార్పొరేటర్లు టీడీపీ గూటికి చేరుకున్నారు. నెల్లూరు కార్పొరేషన్‌లో ఇద్దరు డిప్యూటీ మేయర్ పదవులు ఉండగా, అందులో ఒకటి రూప్‌కుమార్ యాదవ్‌కు కేటాయించగా ఆయన కొనసాగుతున్నారు. రెండో డిప్యూటీ మేయర్‌గా ఖలీల్ అహ్మద్‌ను నియమించారు. అయితే ఆయన గత సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు నగర వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాల్సి రావడంతో డిప్యూటీ మేయర్ పదవికి రాజీనామా చేయక తప్పలేదు. ఈ క్రమంలో ఆ పదవికి ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ఇవ్వడంతో పార్టీ ఫిరాయించిన కార్పొరేటర్లు డోలాయమానంలో కొట్టుమిట్టాడుతున్నారు.

కొంప ముంచే చేతులెత్తే విధానం

డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్ ఎన్నికలకు సంబంధించి సభ్యులు చేతులెత్తే విధానం అమలు చేస్తున్నారు. ఈ విధానంలో అయితే వీడియో రికార్డెడ్ ఆధారంగా పార్టీ ఫిరాయింపుల చట్ట ప్రకారం అనర్హత వేటు పడే అవకాశం ఉంది. ఎన్నిక ప్రక్రియ అంతా ఎన్నికల కమిషన్ తప్పక వీడియో రికార్డింగ్ చేయిస్తుంది. సభ్యుల పేర్లతో సహా ఎవరు ఏ పార్టీ అభ్యర్థికి చేయి ఎత్తారనేది ప్రతిదీ రికార్డింగ్ అవుతుంది. ఈ క్రమంలో విప్ ధిక్కరిస్తే తప్పక అనర్హత వేటు పడి పదవులు కోల్పోయే అవకాశం ఉండడంతో ఫిరాయింపుదారుల్లో ఆందోళన నెలకొంది.

బుచ్చిరెడ్డిపాళెంలో..

బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీలో 20 వార్డులు ఉన్నాయి. గతంలో జరిగిన ఎన్నికల్లో 18 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయం సాధించారు. కేవలం రెండు వార్డుల్లో మాత్రమే టీడీపీ సభ్యులు గెలిచారు. అప్పట్లో బుచ్చిరెడ్డిపాళెం చైర్‌పర్సన్ ఎన్నిక పూర్తి చేశారు. కానీ రెండు వైస్ చైర్మన్ల ఎన్నిక మాత్రం జరగలేదు. ఈక్రమంలో కూటమి ప్రభుత్వం రావడంతో వైఎస్సార్‌సీపీ నుంచి 9 మంది కౌన్సిలర్లను రాజకీయ, ఆర్థిక అవసరాలతో ముడిపెట్టి టీడీపీలోకి చేర్చుకున్నారు. ఆ రెండు పదవులకు ఎన్నికలు నిర్వహించేందుకు కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో టీడీపీ నేతలు కౌన్సిలర్లతో క్యాంప్ రాజకీయాలు మొదలు పెట్టారు. అయితే విప్‌జారీ ప్రక్రియ తెరపైకి రావడంతో కౌన్సిలర్లు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నట్లు వారి సన్నిహితులు చెబుతున్నారు.



వేమాలశెట్టి బావిలో బెల్లం వేసి పూజలు చేస్తున్న భక్తులు





స్వామి దర్శనానికి బయట నుంచి బారులు తీరిన భక్తులు, విశేష అలంకరణలో వైద్య వీరరాఘవ స్వామి

బలిపీఠానికి ఉప్పు, మిరియాలతో అభిషేకం చేస్తున్న భక్తులు



వైద్య వీరరాఘవా.. వరాలియ్యవా..

పుష్యమాసంలో వచ్చే బహుళ అమావాస్య (మౌని, చొల్లంగి అమావాస్య) రోజున భక్తుల ఈతి బాధలకు మోక్షం కలిగించేందుకు సాక్షాత్తు విష్ణుమూర్తి భూమిపై వైద్య వీరరాఘవస్వామిగా అవతరించారని, గంగ ఆకాశం నుంచి అమృతంగా మారి భూమిపైకి వస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆ రోజున వైద్య వీరరాఘవస్వామిని దర్శించుకుని, గంగమ్మను పూజిస్తే కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. బుధవారం మౌని, చొల్లంగి అమావాస్యను పురస్కరించుకుని నెల్లూరు నగరంలోని రామ్‌నగర్‌లో వేమాలశెట్టి బావి ప్రాంగణంలో కొలువైన వైద్య వీరరాఘవస్వామిని భక్తులు వేల సంఖ్యలో దర్శించుకున్నారు. కోరికలు ఫలించిన భక్తులు వేమాలశెట్టిబావిలో బెల్లం సమర్పించారు. బలి పీఠం వద్ద తమ కోరికలు నెరవేరాలని ఉప్పు, మిరియాలు సమర్పించారు. వైద్య వీరరాఘవా.. వరాలియ్యవా.. అంటూ వేడుకున్నారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, నెల్లూరు

ఉరేసుకుని విద్యార్థిని ఆత్మహత్య


దుర్గా (ఫైల్)

ఇందుకూరుపేట: మండలంలోని ఆదెమ్మసత్రానికి చెందిన అంతోజీ దుర్గా (14) అనే విద్యార్థిని ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. బుధవారం ఎస్సై నాగార్జునరెడ్డి వివరాలు తెలియజేశారు. ఆదెమ్మసత్రానికి చెందిన వేణుగోపాలాచారి, లావణ్య దంపతులకు కొడుకు, కుమార్తె సంతానం. కుమార్తె దుర్గా ఆదెమ్మసత్రం జెడ్పీ ఉన్నత పాఠశాల్లో తొమ్మిదో తరగతి చదువుతోంది. రోజులాగే మంగళవారం పాఠశాలకు వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి చేరుకుంది. రాత్రి దుర్గా బాత్రూంలోకి వెళ్లింది. ఎంతకీ బయటకు రాకపోవడంతో తల్లి కేకలు వేస్తూ బలవంతంగా తలుపు తోసింది. చున్నీతో దుర్గా ఉరేసుకుని కనిపించింది. కిందకు దించగా అప్పటికే చనిపోయి ఉంది. సమాచారం అందుకున్న ఎస్సై నాగార్జునరెడ్డి ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు ఆరా తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. బుధవారం సీఐ సుధాకర్ రెడ్డి, ఎస్సైలు పాఠశాలకు వెళ్లి దుర్గా స్నేహితులు, ఉపాధ్యాయులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. కాగా విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని ఎస్సై తెలిపారు.

కెనరా బ్యాంక్ Canara Bank | ప్రాంతీయ కార్యాలయం : నెల్లూరు, రికవరీ సెక్షన్, రిత్విక్ ఎన్‌క్లేవ్, ఎ.కె. నగర్, నెల్లూరు, ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా-524004.

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: M/s. శ్రీ లక్ష్మీ గణపతి ఫ్లైయాష్ బ్రిక్స్, యజమాని: శ్రీ దంపర్ల గురుబ్రహ్మం** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ. 42,95,449.17 (అక్షరాల నలభై రెండు లక్షల తొంభై ఐదు వేల నాలుగు వందల నలభై తొమ్మిది రూపాయలు మరియు పదిహేడు పైసలు మాత్రమే)** మొత్తంను సదరు నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా తేది **19.11.2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని తేది **27.01.2025న స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత, హామీదారు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్, మొగిలిచెర్ల బ్రాంచ్** వారికి తేది 24/01/2025 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.44,02,342.17 (అక్షరాల నలభై నాలుగు లక్షలు రెండు వేల మూడు వందల నలభై రెండు రూపాయలు మరియు పదిహేడు పైసలు మాత్రమే)** + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:
ప్రకాశం జిల్లా, కందుకూరు రెవెన్యూ మండలం, మహాదేవపురం గ్రామపంచాయతీ, మహాదేవపురం గ్రామము, సర్వే నెం.1879 నందు 387 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.2 ఖాళీ స్థలము ఆస్తికి సంబంధించిన యావదాస్తి. స్థలమునకు హద్దులు: **తూర్పు:** ప్లాట్ నెం.9; **పడమర:** బజారు; **దక్షిణం:** బజారు; **ఉత్తరం:** నేలబొట్ల శివరామశర్మకు చెందిన ప్లాట్ నెం.1.

తేది: 27.01.2025, ప్రదేశం: నెల్లూరు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank | ప్రాంతీయ కార్యాలయం : నెల్లూరు, రికవరీ సెక్షన్, రిత్విక్ ఎన్‌క్లేవ్, ఎ.కె. నగర్, నెల్లూరు, ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా-524004.

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: M/s. శ్రీ సాయి వెంగమాంబ ఇన్‌ఫ్రా, యజమాని: శ్రీమతి మాదల విజయలక్ష్మి** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ. 36,83,016.60 (అక్షరాల ముప్పై ఆరు లక్షల ఎనభై మూడు వేల పదహారు రూపాయలు మరియు అరవై పైసలు మాత్రమే)** మొత్తంను సదరు నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా తేది **19.11.2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని తేది **27.01.2025న స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత, హామీదారు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్, మొగిలిచెర్ల బ్రాంచ్** వారికి తేది 24/01/2025 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.37,73,763.60 (అక్షరాల ముప్పై ఏడు లక్షల డెబ్బై మూడు వేల ఏడు వందల అరవై మూడు రూపాయలు మరియు అరవై పైసలు మాత్రమే)** + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:
ప్రకాశం జిల్లా యస్.డి., కందుకూరు, వాలేటివారి మండలం, వాలేటివారిపాలెం పంచాయతీ, సర్వే నెం.173/1 నందు శ్రీమతి మాదల విజయలక్ష్మి పేరునగల 4714 చ॥గ॥ విస్తీర్ణముగల ఖాళీ స్థలము యావత్తు. హద్దులు: **ప్లాట్ నెం.1: తూర్పు:** రోడ్డు విస్తీర్ణము 18 అ॥; **పడమర:** గవర్నమెంట్ స్థలము విస్తీర్ణము 42'6"; **దక్షిణం:** ప్లాట్ నెం.6 యొక్క స్థలము విస్తీర్ణము 52'3"; **ఉత్తరం:** రోడ్డు. మొత్తం విస్తీర్ణము 2260 చ॥గ॥. **ప్లాట్ నెం.19: తూర్పు:** కంభ చెంచయ్య యొక్క స్థలము; **పడమర:** రోడ్డు; **దక్షిణం:** ప్లాట్ నెం.20 యొక్క స్థలము; **ఉత్తరం:** రోడ్డు. మొత్తం విస్తీర్ణము 2454 చ॥గ॥.

తేది: 27.01.2025, ప్రదేశం: నెల్లూరు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank | ప్రాంతీయ కార్యాలయం : నెల్లూరు, రికవరీ సెక్షన్, రిత్విక్ ఎన్‌క్లేవ్, ఎ.కె. నగర్, నెల్లూరు, ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా-524004.

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: M/s శ్రీ వెంకట కృష్ణ బ్రిక్స్, యజమాని: చెరుకూరి వెంకట సుబ్బమ్మ** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ. 51,41,803.48 (అక్షరాల యాభై ఒక్క లక్షల నలభై ఒక్క వేల ఎనిమిది వందల మూడు రూపాయలు మరియు నలభై ఎనిమిది పైసలు మాత్రమే)** మొత్తంను సదరు నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా తేది **19.11.2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని తేది **27.01.2025న స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత, హామీదారు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్, మొగిలిచెర్ల బ్రాంచ్** వారికి తేది 24/01/2025 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.52,71,616.48 (అక్షరాల యాభై రెండు లక్షల డెబ్బై ఒక్క వేల ఆరు వందల పదహారు రూపాయలు మరియు నలభై ఎనిమిది పైసలు మాత్రమే)** + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:
ప్రకాశం జిల్లా, కందుకూరు యస్ఆర్‌ఓ, వాలేటివారి మండలం, వాలేటివారిపాలెం గ్రామపంచాయతీ, వాలేటివారిపాలెం గ్రామము, సర్వే నెం.173/1 నందు ఎ॥ 1.29 సెంట్లలో 545 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.20 మరియు 21 ఇంటి స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: **తూర్పు:** కుంబాల చెంచయ్యకు చెందిన స్థలము; **దక్షిణం:** ఎగ్రిక్యూటింగ్స్ ప్లాట్ నెం.22; **పడమర:** 12 అ॥ వెడల్పుగల బజారు; **ఉత్తరం:** మాదల విజయలక్ష్మికి చెందిన ప్లాట్ నెం.19.

తేది: 27.01.2025, ప్రదేశం: నెల్లూరు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank | ప్రాంతీయ కార్యాలయం : నెల్లూరు, రికవరీ సెక్షన్, రిత్విక్ ఎన్‌క్లేవ్, ఎ.కె. నగర్, నెల్లూరు, ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా-524004.

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి [illegible] బకాయి సొమ్ము రూ.1,33,936.50/- [illegible] తేది 15.11.2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

[illegible] తేది 27.01.2025న స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

[illegible] బకాయి రూ.1,50,099.67 [illegible] + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:
[illegible]

తేది: 27.01.2025, ప్రదేశం: నెల్లూరు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

'వంద'నం.. అభినందనం

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో మైలురాయిని అధిగమించింది. సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి జీఎస్‌ఎల్‌వీ – ఎఫ్15 రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. అంతర్జాతీయ స్థాయిలో దేశ ప్రతిష్టను ఇనుమడింపజేసింది. సెకండ్ జనరేషన్ ఉపగ్రహం నావిక్–2ను సమర్థవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ క్రమంలో నావిగేషన్ వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. ప్రతిష్టాత్మక వందో ప్రయోగం పకడ్బందీగా పూర్తి కావడంతో షార్ శాస్త్రవేత్తల్లో ఆనందం వెల్లివిరిసింది.


గ్యాలరీ నుంచి ప్రయోగాన్ని వీక్షిస్తున్న ప్రేక్షకులు


రోదసీలోకి దూసుకెళ్తున్న జీఎస్‌ఎల్‌వీ ఎఫ్15

- విజయవంతంగా జీఎస్‌ఎల్‌వీ – ఎఫ్15 ప్రయోగం
- నిప్పులు చిమ్ముకుంటూ నింగికేగిన రాకెట్
- కక్ష్యలోకి చేరిన నావిక్– ఉపగ్రహం
- షార్ శాస్త్రవేత్తల్లో అవధులు దాటిన ఆనందం
- ప్రతిష్టాత్మక మైలురాయిని అధిగమించిన ఇస్రో

సూళ్లూరుపేట: సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ షార్‌లోని రెండో ప్రయోగవేదిక నుంచి బుధవారం ఉదయం 6.23 గంటలకు జీఎస్‌ఎల్‌వీ – ఎఫ్15 రాకెట్ విజయవంతంగా రోదసీలోకి దూసుకెళ్లింది. మొత్తం ప్రయోగం 19.10 నిమిషాల్లోనే పూర్తయింది. 2,250 కిలోల బరువు కలిగిన నావిక్–2 ఉపగ్రహం విజయవంతంగా కక్ష్యలోకి చేరింది. నావిగేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ఐఆర్ఎన్ఎస్ఎస్‌కు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు సెకండ్ జనరేషన్ ఉపగ్రహమైన నావిక్–2ను ఇస్రో శాస్త్రవేత్తలు ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టారు. ఈ ప్రయోగంతో షార్ సగర్వంగా సెంచరీ మైలురాయి మీద నిలబడింది. ఇస్రో ప్రయోగాల పరంపరలో ఎన్నో మైలురాళ్లు దాటింది. అయితే ఇది వందో ప్రయోగం కావడంతో చరిత్ర పుటల్లోకెక్కింది.

గ్యాలరీలో వీక్షకుల సందడి

జీఎస్‌ఎల్‌వీ – ఎఫ్15 రాకెట్ ప్రయోగాన్ని వీక్షించేందుకు ఆంధ్రా, తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి సుమారు ఆరు వేల మంది తరలివచ్చారు. వందో ప్రయోగం కావడంతో తెల్లవారుజామునే మంచును సైతం లెక్క చేయకుండా వీక్షకుల గ్యాలరీలోకి చేరుకున్నారు. రోదసీలోకి రాకెట్ దూసుకెళ్తుంటే జయహో భారత్.. జయహో ఇస్రో.. అంటూ నినాదాలు చేశారు. జాతీయ జెండాలను చేతపట్టి సగర్వంగా కేరింతలు కొట్టారు. సూళ్లూరుపేట నుంచి శ్రీహరికోట వరకు కార్లు, స్కూల్ వ్యాన్లు, బస్సులు బారులు తీరి కనిపించాయి.

శుభాకాంక్షల వెల్లువ

జీఎస్‌ఎల్‌వీ ఎఫ్15 ప్రయోగం విజయవంతం కావడంపై తిరుపతి ఎంపీ గురుమూర్తి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. వంద ప్రయోగాలు పూర్తి చేసి చరిత్ర సృష్టించినందుకు ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్, షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, ఇతర శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.

నాలుగు విఫలం.. 13 సఫలం

జీఎస్‌ఎల్‌వీ సిరీస్‌లో ఇస్రో ఇప్పటి వరకు 17 ప్రయోగాలు చేసింది. అందులో 13 విజయవంతం కాగా, కేవలం నాలుగు ప్రయోగాలు మాత్రమే విఫలమయ్యాయి. బుధవారం నిర్వహించిన జీఎస్‌ఎల్‌వీ – ఎఫ్15 ఈ సిరీస్‌లో 17వ ప్రయోగం. ఇది వందో ప్రయోగం కావడంతో శాస్త్రవేత్తల్లో కొంత టెన్షన్ ఉంటుంది. ఎందుకంటే 2010 ఏప్రిల్ 15న స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో క్రయోజనిక్ దశతో చేసిన జీఎస్‌ఎల్‌వీ డీ3 ప్రయోగం విఫలమైంది. అదే సంవత్సరం డిసెంబర్ 25న జీఎస్‌ఎల్‌వీ ఎఫ్6 ప్రయోగంలో రష్యన్ క్రయోజనిక్ దశతో చేసినా విఫలమైంది. ఈ రాకెట్ నింగివైపునకు వెళ్లేటప్పుడు క్రయోజనిక్ దశ కింది భాగంలో ఉన్న స్టడ్ విరిగిపోవడంతో మిషన్ కంట్రోల్ రూమ్ నుంచే బ్లాస్ట్ చేశారు. తర్వాత 2014 వరకూ జీఎస్‌ఎల్‌వీ ప్రయోగాల జోలికి ఇస్రో వెళ్లలేదు. క్రయోజనిక్ ఇంధనం లిక్విడ్ ఆక్సిడైజర్, లిక్విడ్ హైడ్రోజన్ కలిపి మైనస్ 220 డిగ్రీల ఉష్ణోగ్రతలో తయారు చేయాల్సి ఉంటుంది. అందుకే సంక్లిష్టమైన క్రయోజనిక్ టెక్నాలజీని అందుకోవడానికి తొలినాళ్లలో కాస్త ఒడిదుడుకులు ఎదుర్కొన్నా నేడు సగర్వంగా నిలబడింది.

దశల వారీగా ప్రయోగం ఇలా..

- జీఎస్‌ఎల్‌వీ – ఎఫ్15 రాకెట్‌కు మంగళవారం వేకువజామున 2.53 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. 27.30 కౌంట్‌డౌన్ సమయంలో రాకెట్‌లోని లిక్విడ్ స్ట్రాపాన్ బూస్టర్లలో ద్రవ ఇంధనం నింపే ప్రక్రియను చేపట్టారు.
- బుధవారం ఉదయం 6.23 గంటలకు కౌంట్‌డౌన్ ముగిసిన వెంటనే 0.00 నిమిషాలకు కోర్ అలోన్ దశలో 138.1 టన్నుల ఘన ఇంధనం, రాకెట్‌కు చుట్టూ ఉన్న నాలుగు స్ట్రాపాన్ బూస్టర్లలో నింపిన 170.7 టన్నుల ద్రవ ఇంధనం మండించి మొదటిదశను 151.2 సెకండ్లకు పూర్తి చేశారు.
- రాకెట్‌లోని రెండోదశను 149.6 సెకండ్లకు మండించి 151.2 సెకండ్లకు పూర్తి చేశారు. ఈ దశలోనే రాకెట్ శిఖర భాగంలో ఉపగ్రహానికి అమర్చిన హీట్ షీల్డ్స్ 237.42 సెకండ్లకు విడిపోయాయి.
- రాకెట్‌లోని మూడో దశ అంటే క్రయోజనిక్ దశను 295.68 సెకండ్లకు మండించి 1,135.38 నిమిషాలకు కటాఫ్ చేశారు. మళ్లీ 1,140.38 సెకండ్లకు క్రయోజనిక్ ఇంజిన్‌ను మండించి 1,147.38 సెకండ్లకు (19.10 నిమిషాలు) 2,250 కిలోల బరువైన నావిక్–2 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టి సెంచరీ ప్రయోగాన్ని పూర్తి చేశారు.


క్రయోజనిక్ దశ నావిక్–2 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి వదిలిపెడుతూ..

స్పందించిన జైళ్ల శాఖ

- సూపరింటెండెంట్‌పై విచారణకు విచ్చేసిన డీఐజీ

నెల్లూరు(క్రైమ్): నెల్లూరు సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాజారావుపై వివిధ ఆరోపణల నేపథ్యంలో ఎట్టకేలకు జైళ్ల శాఖ స్పందించింది. బుధవారం ఆ శాఖ డీఐజీ డాక్టర్ ఎం.వరప్రసాద్ నగరానికి చేరుకున్నారు. మూలాపేటలోని ఏపీ స్టార్స్‌లో మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు రహస్య విచారణ చేశారు. కొద్దిరోజులుగా ఖైదీల బంధువులు, రిమాండ్ నుంచి బయటకు వచ్చిన వ్యక్తి సూపరింటెండెంట్‌తో మాట్లాడుతున్నట్లు ఫోన్ కాల్స్ లీకైన విషయం తెలిసిందే. అవి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దీంతో జైలు ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. దీంతో డీఐజీ సదరు ఆడియోలో ఉన్న వ్యక్తులను పిలిచి విచారణ నిర్వహించి స్టేట్‌మెంట్లను రికార్డు చేసి, వారి వద్దనున్న ఆడియోలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. అనంతరం రాజారావు నుంచి వివరణ తీసుకెళ్లినట్లు సమాచారం. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు సమాచారం.

రోడ్డు దాటుతుండగా..

- ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి


గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

నెల్లూరు(క్రైమ్): రోడ్డు దాటుతున్న గుర్తుతెలియని వ్యక్తిని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో మృతి చెందిన ఘటన బుజబుజనెల్లూరు జాతీయ రహదారిపై జరిగింది. పోలీసుల కథనం మేరకు.. గుర్తుతెలియని సుమారు 40 ఏళ్ల వయసున్న వ్యక్తి కొంతకాలంగా బుజబుజనెల్లూరు పరిసర ప్రాంతాల్లో చిత్తు కాగితాలు ఏరుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం అతను రోడ్డు దాటుతుండగా విజయవాడ నుంచి చెన్నై వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వేగంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సౌత్ ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలించి కేసు నమోదు చేశారు. మృతుడి వివరాలు తెలిసిన వారు తమను సంప్రదించాలని వారు కోరారు.

తల్లిదండ్రులు మందలించారని..

- యువకుడి ఆత్మహత్య


యువకుడి మృతదేహం

బుచ్చిరెడ్డిపాళెం: పని చేయాలంటూ తల్లిదండ్రులు మందలించారని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు.. సంగం మండలం జెండాదిబ్బకు చెందిన మజహరుద్దీన్ (20) అనే యువకుడు ఎలాంటి పనులు చేయకుండా తిరుగుతుండడంతో తల్లిదండ్రులు మంగళవారం రాత్రి మందలించారు. దీంతో మనస్తాపం చెందిన అతను జెండాదిబ్బకు సమీపంలోని బుచ్చిరెడ్డిపాళెం పొలాల్లో షెడ్ వద్ద ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం ఉదయం స్థానికులు చూసి పోలీసులకు సమాచారమిచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సంతోష్‌రెడ్డి తెలిపారు.

నెల్లూరులో రైల్వే ఎస్పీ

నెల్లూరు(క్రైమ్): గుంతకల్ డివిజన్ రైల్వే ఎస్పీ రాహుల్‌మీనా తన కుటుంబంతో మంగళవారం కృష్ణపట్నం పోర్టును సందర్శించారు. బుధవారం ఆయన నెల్లూరు పోలీస్ అతిథి గృహంలో బసచేశారు. రైల్వే డీఎస్పీ కార్యాలయానికి చేరుకుని రికార్డులను పరిశీలించారు. నేర నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఇటీవల రైల్వే సీఐ భుజంగరావుపై ఆ శాఖ సిబ్బంది చేసిన ఫిర్యాదులపై ఆరా తీసినట్లు సమాచారం.

కండలేరులో నీటి నిల్వ

రాపూరు: కండలేరు జలాశయంలో బుధవారం నాటికి 54.808 టీఎంసీ నీరు నిల్వ ఉంది. సోమశిల నుంచి 180 క్యూసెక్కుల నీరు వస్తోందని ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: 123
లేయర్ (లైవ్)	: 85
బ్రాయిలర్ చికెన్	: 220
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 244
లేయర్ చికెన్	: 145

పొదలకూరు నిమ్మధరలు (కిలో)

పెద్దవి	: రూ.30
సన్నవి	: రూ.20
పండ్లు	: రూ.10

జీజీహెచ్ సూపరింటెండెంట్‌పై విచారణకు ఆదేశం

నెల్లూరు(అర్బన్): నెల్లూరులోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధానాయక్‌పై ప్రభుత్వం బుధవారం విచారణకు ఆదేశించింది. ఇందుకు సంబంధించి జీఓ ఆర్టీ నంబర్ 52ను విడుదల చేసింది. 1991 నాటి ఏపీ సివిల్ సర్వీసెస్ 20వ నిబంధనలో పేర్కొన్న విధానం ప్రకారం ఈ విచారణ జరుపుతున్నట్టు ప్రభుత్వ కార్యదర్శి పేరుతో ఆదేశాలు జారీ అయ్యాయి. వివిధ అంశాలకు సంబంధించి పదిరోజుల్లో వివరణ ఇవ్వాలని అందులో పేర్కొన్నారు. కలెక్టర్‌గా హరినారాయణన్ ఉన్నప్పుడు సూపరింటెండెంట్‌పై ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఎక్కువగా సెలవులు పెడుతున్నారని, విధులు సక్రమంగా నిర్వహించడం లేదని, చెప్పిన పనులు చేయడం లేదని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. తర్వాత కాలంలో కలెక్టర్ బదిలీపై వెళ్లారు. ఈ నేపథ్యంలో ఆయా అంశాలపై విచారణ జరగబోతున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఈ విషయమై సిద్ధానాయక్‌ను వివరణ కోరగా విచారణకు ఆదేశించినట్టు తనకు తెలియదన్నారు. తాను ఏ పొరపాటు చేయలేదని తెలిపారు. ఇంకా ఉత్తర్వులు తమ కార్యాలయానికి రాలేదని వెల్లడించారు.

సమగ్ర శిక్ష కార్యాలయము, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

Rc.No.60/A5/KGBV/SS/2025 | తేది: 29.01.2025

టెండరు ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని **రాణి లక్ష్మీబాయి ఆత్మ రక్ష పరిశీలన – ఆత్మ రక్షణ** కార్యక్రమములో భాగముగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు అనగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో 6 నుండి 8 తరగతులల్లో చదువుచున్న **3631 మంది విద్యార్థినులకు** మరియు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయములు, ఆదర్శ పాఠశాలలు, మునిసిపల్ పాఠశాలలు, సామాజిక సంక్షేమ పాఠశాలలు, గిరిజన సంక్షేమ మరియు హైస్కూల్ ప్లస్ పాఠశాలల్లో 6 నుండి 9 తరగతులు చదువుచున్న **34763 మంది విద్యార్థినులకు రాణి లక్ష్మీబాయి ఆత్మరక్ష పరిశీలన – ఆత్మ రక్ష ప్రశిక్షణ్ (Self Defence Programme)** పథకం క్రింద **20 సెషన్స్** క్రింద **కరాటే లేదా టైక్వాండ్** వంటి స్వీయరక్షణ కళల్లో శిక్షణ ఇచ్చుటకు గాను **Indian Companies Act,1956** లేదా **Indian Companies Act,2013** లేదా **Limited Liability Partnership Firm** లేదా **Registration Act, 1860** లేదా **1882** ప్రకారం రిజిస్టర్ కాబడిన సొసైటీ లేదా ట్రస్ట్ నుండి పై స్వీయరక్షణ కళల్లో **తేది 31.03.2024** నాటికి కనీసం **3 సంవత్సరములు** నుండి ఉనికిలో ఉండి విద్యార్థులకు శిక్షణ ఇచ్చుచున్న సంస్థల నుండి పైన తెలిపిన పాఠశాలల్లో గల విద్యార్థినులకు శిక్షణ ఇచ్చుటకు గాను దరఖాస్తులనును కోరడమైనది.

అర్హత వివరములు, టెక్నికల్ క్వాలిఫికేషన్స్ వివరములు, ఎంపిక విధానం మరియు దరఖాస్తు సమర్పించవలసిన సర్టిఫికేట్స్ వివరములు ఈ కార్యాలయపు **www.deonellore.50webs.com** నందు పొందుపరచబడినవి. ఆసక్తి గల సంస్థలు సదరు **website** నుండి వివరములు తెలుసుకొని పూర్తి చేయబడిన దరఖాస్తులను **తేది 30.01.2025 నుండి 01.02.2025 సాయంత్రం 5.00 గంటల లోగా** సమగ్ర శిక్ష కార్యాలయము, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, కార్యాలయమునకు నేరుగా అందజేయవలసినదిగా అడిషినల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్, సమగ్ర శిక్ష, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు వారు పత్రికాముఖంగా కోరుచున్నాము.

అడిషినల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్, సమగ్ర శిక్ష, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

కెనరా బ్యాంక్ Canara Bank | ప్రాంతీయ కార్యాలయం : నెల్లూరు, రికవరీ సెక్షన్, రిత్విక్ ఎన్‌క్లేవ్, ఎ.కె. నగర్, నెల్లూరు, ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా-524004.

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: M/s. శ్రీ బాలాజీ బ్రిక్ ఇండస్ట్రీ, యజమాని: శ్రీ చెయ్యపల్లి కృష్ణ** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ. 16,13,529.74 (అక్షరాల పదహారు లక్షల పదమూడు వేల ఐదు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మరియు పైసలు డెబ్బై నాలుగు మాత్రమే)** మొత్తంను సదరు నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా తేది **19.11.2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని తేది **27.01.2025న స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత, హామీదారు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్, మొగిలిచెర్ల బ్రాంచ్** వారికి తేది 24/01/2025 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.16,73,024.74 (అక్షరాల పదహారు లక్షలు డెబ్బై మూడు వేల ఇరవై నాలుగు రూపాయలు మరియు డెబ్బై నాలుగు పైసలు మాత్రమే)** + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:
ప్రకాశం జిల్లా, ఒంగోలు యస్ఆర్‌ఓ, టంగుటూరు మండలం, టంగుటూరు గ్రామపంచాయతీ, టంగుటూరు గ్రామము, సర్వే నెం.1214/1 మరియు 1214/3 నందు 198 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.59 స్థలము ఆస్తికి సంబంధించిన యావదాస్తి. హద్దులు: **తూర్పు:** 16 అడుగుల వెడల్పుగల బజారు; **దక్షిణం:** ప్లాట్ నెం.60; **పడమర:** 16 అడుగుల వెడల్పుగల బజారు; **ఉత్తరం:** సర్కారు రోడ్డు.

తేది: 27.01.2025, ప్రదేశం: నెల్లూరు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

DIRECT FINAL YEAR
■ **Last Chance:** 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/lateral entry. 9381287629 [T-2489]

■ 10th/Inter, BA, B.Com, B.Sc, BBA, BCA, B.Lis, MA, M.Com, M.Sc, MCA, MBA, M.Lis, Dip, B.Tech, M.Tech, M.Phil, Ph.D., BNYS, BPT. ✆ 90300 30125. [T-2483]

REAL ESTATE
■ స్పాట్ క్యాష్‌తో కనుపర్తిపాడు, పడారుపల్లి, కొండాయపాళెం, కల్లూరుపల్లి, బి.బి.నెల్లూరు, కాకుటూరు, బి.వి.నగర్ ఏరియాలలో అన్ని లే అవుట్ల నందు ప్లాట్‌లు కొనబడును. సంప్ర: 98494 89529. [NA- 11223]

PLOT FOR SALE
■ నెల్లూరు రైల్వేస్టేషన్ నుండి 6 కి.మీ. దూరంలో అల్లీపురం గ్రామంలో 33 అంకణముల తూర్పు ఫేస్ ప్లాట్ అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 91601 21565, 94938 25006. [NA-6804]

■ నెల్లూరు జిల్లాలో పొలములు, ప్లాట్లు కొనబడును, అమ్మబడును. ఎయిర్‌పోర్ట్‌కు దగ్గరలో 18.5 అం॥ల ప్లాట్ 6 1/2 లక్షలు మాత్రమే. వివరములకు సంప్రదించండి: 98664 35396. [NA-868]

■ నెల్లూరు, ఇస్కాన్ సిటీ, సి-బ్లాక్‌లో 50 అంకణములు (60X60 Size) వెస్ట్ ఫేస్ ప్లాట్ అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 93910 46354, 89190 66484. [NA-11220]

■ అల్లూరు నల్లవారి తోట, ట్యాంక్ సెంటర్ వద్ద GF 50 అం॥లు + FF 40అం॥లు గల బిల్డింగ్ స్కూల్స్, సూపర్‌మార్కెట్, హాస్పిటల్స్, కమర్షియల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 9441003848. [N-1256631]

TO-LET
■ **Available 3BHK House in First Floor** For Rent at Ramalingapuram, Nellore. Contact: 9848251945, 9391663316. [NA-6797]

WANTED
■ **Wanted Teachers in Kavali for IIT-Maths,** Physics, Chemistry, Biology, Academic Principal, PRO's, Accountants. High school Science, Social. 99498 49758. [N-1256644]

■ ఆటో మొబైల్స్ షాప్‌లో అకౌంటెంట్ కావలెను. జీతం : 10వేలు. అర్హత : డిగ్రీ. వివరములకు సంప్రదించండి : 94402 58917. [NA-6802]

■ నెల్లూరు టౌన్‌లోని VR College ఎదురుగా, IDBI బ్యాంకు మిద్దె మీద, ఆడిటర్ ఆఫీసులో పని చేయుటకు బికాం డిగ్రీ కలిగిన (Gent) అకౌంటెంటు కావలెను. సంప్రదించండి : 94402 75175. [NA-4067]

■ నెల్లూరు మూలపేట ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం ఎదురుగా B.B.R Oil Filling Station నందు పని చేయుటకు పంపుబాయ్స్, ఎయిర్ బాయ్స్ కావలెను. జీతం:13000/-.సంప్రదించండి :98669 06803. [NA-6799]

■ రాజ్ రిఫ్రిజిరేషన్స్, సుబేదారుపేట (బోసు బొమ్మ దగ్గర) నెల్లూరు - మా గోడౌన్‌లో పని చేయుటకు హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయ జీతం. సంప్రదించండి : 98666 72833. [NA-876]

■ కోవూరులోని ప్రముఖ ఫీడ్ ఫ్యాక్టరీలో పని చేయుటకు Tally & Income Tax అకౌంట్స్‌లో అనుభవం గల అకౌంటెంట్ (M/F) కావలెను. సంప్ర : 70133 32153, 97015 15664. [NA-11226]

■ నెల్లూరు మాగుంట లేఅవుట్, క్లాసిక్ మార్కెటింగ్ టైల్స్ & శానిటరీ వేర్ షోరూంలో వర్క్ చేయుటకు యువతి / యువకులు కావలెను. Qlf : ఇంటర్, డిగ్రీ. సెల్ : 94912 71139, 88076 16861. [NA-23954]

■ **Tally** తెలిసిన అకౌంటెంట్ కావలెను. చిల్డ్రన్స్ పార్క్ రోడ్, విజయ డయాగ్నోస్టిక్ దగ్గర, నెల్లూరు. వివరాలకు సంప్రదించండి. సెల్ : 86994 99487. [NA-5481]

■ SBI లో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేయుటకు Executives కావలెను. జీ:18,000 - 24,000, వయస్సు: 35 లోపు, అన్ని రకాల బ్యాంక్ ఉద్యోగాలకు సంప్ర: 9121905906. [T-2492]

■ తిరుపతి దగ్గర గవర్నమెంట్ కాలేజీ కోసం కాంట్రాక్టు పద్ధతిలో House Keeping స్టాఫ్ కావలెను. జీ:20,000 (8గం. డ్యూటీ). 45 సం.ల లోపు .సంప్ర: 9059054495, 9949942245. [T-2490]

■ ప్రముఖ MNC కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీలు పురుషులు కావలెను. Qul: 10th- డిగ్రీ, జీతం: 15000-25000 వరకు అనుభవమును బట్టి వర్క్ ఫ్రం హోం అవకాశం కల్పించబడును. 9380316015, 9019041491 [G-9143]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP&డాక్టర్స్ కావలెను. జీ:15 వేలు - 40వేలు, ఫ్రీరూం+భోజనం. HYD. 7993583999. [HA-99693]

■ ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను పేషేంట్లను పిల్లలను చూసుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతిఫుడ్ జీ:20k ఫోన్: 8977639662, 8977639663 [SCA25001369]

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థకు Tally, MS-Office తెలిసిన Accountant మరియు 8, 12Hrs. నెల్లూరు, గూడూరులో డ్యూటీ చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 10,000 to 15,000. సంప్ర:9908954793, 7702577508. [NA-6801]

■ విష్ణుప్రియ TVS షోరూం MGమాల్ ప్రక్కన, దర్గామిట్ట, నెల్లూరు నందు జాబ్ చేయుటకు సేల్స్ కన్సల్టెంట్స్ (లేడీ / జంట్), సర్వీస్ సూపర్‌వైజర్స్, లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. (Min. 1 Year Exp.) Age : 35సం॥లోపు, జీతం Upto 15000/-. నెల్లూరు టౌన్ వారికి ప్రాధాన్యత. ఇంటర్వ్యూ టైం : 3PM to 5PM. వివరములకు సంప్రదించండి: 85005 25123. [NA-23948]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.